మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

ఘనంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల సన్మానం.

విశ్వంభర, నిజామాబాద్:

ఐకమత్యంతో ఉండి మున్నూరు కాపులా సత్తా చాటుదామని మాజీ మేయర్, మున్నూరు కాపు జిల్లా సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ అన్నారు. ఆదివారం మున్నూరు కాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన మహోత్సవం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ నగర్ నుంచి ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం వరకు బైక్ ర్యాలీనిర్వహించారు. సందర్భంగా గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఉద్దేశించి ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ..మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని, ఏ కష్టం వచ్చినా జిల్లా కేంద్రంలో నేనున్నానని మర్చిపోవద్దన్నారు. రాజకీయంగా ఎదుగుదలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ సింహాలు ఉన్నాయని, ఏ విషయంలోనైనా అండగా ఉంటానన్నారు.జిల్లాలో 450 పైచిలుకు సర్పంచ్, సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలవడం గొప్ప విషయమని, ఇంతమందిని ఒకే వేదికపై సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. గ్రీన్ కండువాలు ఒకటి ఒకటి ముడివేస్తే నిజామాబాద్ జిల్లాను రావచ్చున్నారు. రాబోవు రోజుల్లో మున్నూరు కాపులతో బ్రహ్మాండంగా సభ నిర్వహించనున్నామని చెప్పకనే చెప్పారు. సన్మాన కార్యక్రమం కోసం ఎంతో మంది శ్రమ దాగిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మీ అందరిని ఇలా చూస్తుంటే ఆనాడు తన తండ్రి ధర్మపురి శ్రీనివాస్ గుర్తొస్తున్నారన్నారు. ఆయన సంఘానికి ఎంతో సేవ చేశారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని, గ్రామ మండల, స్థాయిలలో మున్నూరు కాపులు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా చరిత్రను తిరగరాసే నాయకుడిగా సంజయ్ ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. మున్నూరు కాపు సంఘానికి ధర్మపురి సంజయ్ రాకతో వైభవం సంతరించుకున్నది అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా సంఘ సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. ఆనాడు ధర్మపురి శ్రీనివాస్ జిల్లాలో మున్నూరు కాపు సంఘంతో పాటు అన్ని సంఘాల బలోపేతం

కోసం కృషి చేశారని, ఈనాడు తండ్రి బాటలో నడుస్తూ తనయుడు విజయం సాధించాలన్నారు. మున్నూరు కాపులు అంటేనే దేశానికి అన్నం పెట్టి రైతులు, ఆ రైతులు ఈనాడు ప్రజా ప్రతినిధులుగా గెలువడం సంతోషంగా ఉందన్నారు. ఆనాడు శీనన్నతో పని చేశా, ధర్మపురి సంజయ్ సంజయ్ తో పనిచేసే అవకాశం పార్టీలు రావడం సంతోషకర విషయం అన్నారు. ఈనాడు ఈ సన్మాన మహోత్సవం జిల్లాలో నిర్వహించడం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత సంచరించుకుంటుందన్నారు. అనంతరం గెలుపొందిన సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు శాలువా పూలమాలతో జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ధర్మపురి సురేందర్, మాజీ మేయర్ ఆకుల సుజాత, రామ్మూర్తి గంగాధర్, ఆకుల చిన్న రాజేశ్వర్, బంటు బలరాం, ఆకుల శ్రీశైలం, తోట రాజశేఖర్, మిద్దె రవీందర్, దారం పోతన్న, అంగిరేకుల సాయిలు, వరాల రాజు, ఆంజనేయులు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

విశ్వంభర, గుండాల:

గుండాల మండలం వస్తా కొండూరు గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీని వీడి. భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండవ కప్పి పార్టీలో ఆహ్వానించిన బీర్ల ఐలయ్య.ప్రజల కోసం కొట్లాడే మహా నాయకుడు వస్తా కొండూరు ప్రజాసేవ చేసే నాయకుడు మన ముందుకు వచ్చిన యువ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చేస్తున్నాం . వస్తా కొండూర్ గ్రామ ప్రజలు మంచి తీర్పు ఇచ్చినందుకు వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాలు తెలియజేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను చూసి . ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు. వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్ కుమార్ గౌడు ఆధ్వర్యంలో , బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు రాగం సోమన్న టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వారితో పాటు ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు యాటరాజు సొసైటీ డైరెక్టర్ సింగారం వెంకన్న , రైతు కోఆర్డినేటర్ నల్ల ప్రభాకర్ రెడ్డి. దిండిగాల స్వామి రావు . ననుబోతు గణేష్, షేక్ మదర్, పిట్టల శ్రీనివాస్, బట్ట మేకల మల్లయ్య, బట్ట మేకల పరుశురాములు,బట్ట మేకల సోమయ్య, దొడ్డి సతీష్,దొడ్డి రాజశేఖర్, తాటిపల్లి మల్లేష్,యువ నాయకులతో కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున బిర్లా ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. వస్తా కొండూరు గ్రామాని

అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని. ప్రతి కార్యకర్తకు నాయకులకు అండగా ఉంటానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఐలయ్య, ఇంత పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వస్తా కొండూరు. గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం

విశ్వంభర, ఆమనగల్లు:

మండల పరిధిలోనిమేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో అన్ని వార్డుల్లో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్,ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ తెలిపారు. గ్రామంలో పాడైన అండర్ డ్రైనేజి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి డ్రైనేజి సమస్య ఆటంకం లేకుండా చూస్తామన్నారు,డ్రైనేజి సమస్య ల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసా ్తమ న్నారు.ముఖ్యంగా మురుగునీటి కాలువల మరమ్మతులు, అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీల నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సోమనబోయిన భద్రమ్మకు నివాళులు

విశ్వంభర, రామన్నపేట.

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన జిల్లా నాయకులు సోమనబోయిన సుధాకర్ యాదవ్ తల్లి సోమనబోయిన భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కక్కిరేణి గ్రామంలోని సుధాకర్ యాదవ్ నివాసం వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు బందెల రాములు, పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, మాజీ సర్పంచ్ పిట్టె కృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు రమేష్, వార్డు మెంబర్లు కన్నబోయిన వెంకటేశం, ముద్రబోయిన శ్రీశైలం, నాయకులు లక్ష్మయ్య మహేష్ యాదయ్య పాల్గొనడం జరిగింది.

డ్రగ్స్ రహిత హైదరాబాద్‌కు ప్రతి ఒక్కరి సహకారం అవసరం

విశ్వంభర, రాజేంద్రనగర్ :

డ్రగ్స్ రహిత హైదరాబాద్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నేషనల్ యూత్ డే సందర్భంగా ద క్వాంటం స్కూల్ ఆ ఎక్సలెన్సిక జూనియర్ కాలేజ్‌ల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ పరిధిలోని కోకాపేట్ క్యాంపస్ వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,డగ్స్ మహమ్మారి నిర్మూలన కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

రుద్రారం మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న నీలం మధు

విశ్వంభర, సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించి ఆ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కూర్మ వెంకన్న, సుధీర్ రెడ్డి, ప్రభు, వంశీ కృష్ణ, ప్రశాంత్,గణేష్, చంటి, మహేష్, కార్తీక్, అశోక్, మహేష్, ప్రవీణ్, గ్రామ పెద్దలు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

విశ్వంభర, నిజామాబాద్:

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని నందిపేట్ మండల కేంద్రంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. నవోదయ ప్రిన్సిపల్ రమేష్ మానస మాట్లాడుతూ విద్యార్థులకు సమయపాలనలతో క్రీడలు ఆడితే యువకుల్లో మేధస్సు పెరుగు పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఎంతో ద్రోహం చేస్తుందని అన్నారు. నవోదయ పాఠశాలలో సంక్రాంతి, పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ముగింపు సందర్భంగా కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులతో కలిసి గాలిపటాలను ఎగరవేసి ఆనందంగా ఉందని అన్నారు. యువత క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆటలు శారీరక దృఢత్వానికి మానసిక ప్రశాంతతకు విజయం సాధించేందుకు ఎంత అవసరమని పేర్కొన్నారు క్రికెట్ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓడినవారు లోపాలు తెలుసుకొని మరింత కృషి తో ముందుకు సాగాలని సూచించారు గెలిచిన వారిని విజయాలు సాధించేలా మేలుకోవాలు అలవర్చుకోవాలని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు నిర్మూలనపై యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అలవాటు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీం ఏర్పాటు చేసిందని యువత క్రీడల వైపు ఆసక్తి పెంచి జిల్లా రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నవోదయ హై స్కూల్ కరస్పాండెంట్, రమేష్ మానస, ఉపాధ్యాయ బృందం. రాజేందర్, లాస్య టీచర్ అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ పండుగ ఉత్సవాలు

విశ్వంభర, పరిగి:

మండల పరిధిలోని కుదావందుపూర్ గ్రామంలో మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పోతురాజు విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మైసమ్మ పండుగ గ్రామంలోని ప్రజలంతా ఐకమత్యంగా ఉత్సాహంగా మైసమ్మ పండుగ ఉత్సవంలో పాల్గొంటారు. దైవచింతలతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడే యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు యాటాకర్ల శ్రీనివాస్, గ్రామస్తులు రామాంజనేయులు, వెంకటయ్య, యాదయ్య, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

విశ్వంభర , సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా రుద్రారం, మల్లికార్జున్ నగర్ వడ్డెర సమాజ మార్గదర్శి, పోరాట యోధుడు వడ్డె ఒబన్న జయంతిని పురస్కరించుకుని రుద్రారం మల్లికార్జున్ నగర్ కాలనీలో జయంతి వేడుకలను వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా వడ్డె ఒబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో వడ్డెర సంఘం సభ్యులు పల్ల సతీష్ కుమార్, ఉమా మహేష్, శివ కుమార్, వంశి, గణేష్, దుర్గయ్య, నర్సింలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ, వడ్డె ఒబన్న వడ్డెర సమాజానికి మార్గ దర్శిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. హక్కుల సాధన కోసం ఆయన చేసిన ఉద్యమాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. వడ్డెర సమాజం విద్య, ఐక్యత, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలంటే వడ్డె ఒబన్న ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రభుత్వం వడ్డెర కులస్తుల సమస్యలను గుర్తించి, వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జయంతి వేడుకలు వడ్డెర సమాజంలో ఐక్యతను మరింత బలపరిచాయని నాయకులు పేర్కొన్నారు.

బధిరుల కాలేజీల ఏర్పాటుతో దివ్యాంగుల హర్షం

విశ్వంభర, అంబర్ పేట :

బధిరుల జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటు హామీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర వికలాంగుల, వృద్ధుల మంత్రి అడ్లురి లక్ష్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. మలక్‌పేట్ వికలాంగుల సంక్షేమ భవన్ ఆవరణలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మన్ బధిరుల జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల దివ్యాంగ సంఘాల నేతలు సంతోషం వ్యక్తం చేశారు. అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్, కో-కన్వీనర్లు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా డీఎస్డీ ఆధ్వర్యంలో పలు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు బధిరుల విద్యాభివృద్ధి కోసం వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బధిరుల విద్యార్థుల చదువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయంతో బధిరుల విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, బి. రాఘవేంద్ర, సుబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశ్వంభర, బొంతపల్లి:

హైదరాబాదు బొంతపల్లిలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ యోగా గురువు రవి శర్మ అఖిల, కళాశాల చైర్మన్ ముత్యం శెట్టి శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ జ్ఞానేశ్వరి, ఎండీ శ్రావణ్ కుమార్ ప్రారంభించారు.భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, రంగురంగుల ముగ్గులతో విద్యార్థులు సందడి చేయగా, సంప్రదాయ వస్త్రాలతో కళాశాల ఆవరణంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, గాయకులు ముదిరెడ్డి ఈశ్వర్, ప్రియదర్శిని, ప్రిన్సిపల్స్, హెచ్ఓడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

3.730 కేజీల గంజాయి స్వాధీనం

విశ్వంభర, హైదరాబాద్:

సరూర్‌నగర్ సాగర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో డిటిఎఫ్ సీఐ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో లాతూర్ నుంచి దిగుమతి చేసిన 3.730 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎండి ఇర్ఫాన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని సెల్‌ఫోన్‌తో పాటు స్కూటీని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.1.75 లక్షలుగా అంచనా వేశారు.నిందితుడిని, స్వాధీనం చేసిన గంజాయిని సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

చేప చర్మంతో పెంపుడు కుక్కకు కొత్త జీవితం..

విశ్వంభర, బషీర్ బాగ్ :

తీవ్రమైన, విషపూరిత ఇన్ ఫెక్షన్ కారణంగా యాభై శాతం చెడిపోయిన కుక్క చర్మానికి చేప చర్మం తో అంటుకట్టుట విధానం విజయవంతంగా నిర్వహించడం ద్వారా కుక్కకు కొత్త జీవితాన్ని ఇచ్చినట్లు హైదరాబాద్ పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ వెటర్నరీ డాక్టర్ వెంకట్ యాదవ్ చెప్పారు. ఈ చికిత్స భారతీయ పశువైద్యంలో ఒక నూతన ఆవిష్కరణ అని ఆయన పేర్కొన్నారు. ఇది అధునాతన జంతు సంరక్షణ వైద్యంలో ఒక పురోగతిని సూచిస్తుందని ఆయన తెలిపారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విషపూరిత ఇన్ ఫెక్షన్ ఉన్న కుక్కకు ఇప్పటివరకు పశువైద్య విధానంలో అందుబాటులో ఉన్న చికిత్స ను పరిమితంగా చేశారని, అయితే వినూత్నంగా అత్యాధునిక పునరుత్పత్తి పద్ధతులను అవలంభించి ప్రాసెస్ చేయబడిన చేప చర్మాన్ని కుక్కకు ఇన్ ఫెక్షన్ సొకిన చోట (అంటుకట్టే విధానం తో) అమర్చినట్లు వివరించారు. ఈ చికిత్స వైద్యాన్ని వేగవంతం చేయడంతో పాటు నొప్పిని తగ్గించి ఇన్ ఫెక్షన్ నివారిస్తుందని, తద్వారా సహజ కణజాల పునరుత్పత్తికి దోహదపడుతుందన్నారు.సమావేశంలో ప్రభుత్వ వెటర్నరీ కళాశాల మాజీ ప్రిన్సిపల్, ప్రముఖులైన ప్రొఫెసర్ లక్ష్మణ్, పశువైద్య నిపుణులు డాక్టర్ షిరిన్ పాల్గొని ప్రసంగించారు.

కిషన్ రాజ్ చౌహాన్‌ను ట్రైబల్ లాయర్స్ అసోసియేషన్ మద్దతు

విశ్వంభర, హైదరాబాద్:

బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సభ్యులుగా పోటీ చేస్తున్న న్యాయవాది కిషన్ రాజ్ చౌహాన్‌కు మద్దతుగా ట్రైబల్ లాయర్స్ అసోసియేషన్ (రంగారెడ్డి జిల్లా) ఆధ్వర్యంలో సంఘీభావ సమావేశం ఆదివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిందిఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, మాజీ పార్లమెంట్ సభ్యులు రవీంద్ర నాయక్ హాజరై ప్రసంగించారు. గిరిజన న్యాయవాదుల హక్కులు, సమస్యలను బార్ కౌన్సిల్ స్థాయిలో సమర్థంగా ప్రతినిధ్యం వహించగల వ్యక్తి కిషన్ రాజ్ చౌహాన్ అని వారు పేర్కొంటూ, ఆయనను గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు.గిరిజన న్యాయవాదుల సంఘం (రంగారెడ్డి జిల్లా) అధ్యక్షులు జమ్లా నేనావత్, ప్రధాన కార్యదర్శి బద్రు గుగులోతు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జూనియర్, సీనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాదులు జరిచంద్రు నాయక్, శ్రీనివాస్ నాయక్, కృష్ణ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొని కిషన్ రాజ్ చౌహాన్‌కు తమ సంఘీభావం, మద్దతు ప్రకటించారు.

రాజకీయాలను అపవిత్రం చేయకూడదు

విశ్వంభర, హైదరాబాద్:రాజకీయాలను అపవిత్రం చేయకుండా అంకితభావంతో ప్రజాసేవ చేయాలని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షుడు కుండే వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సర్పంచులుగా ఎన్నికైన నూతన ప్రజాప్రతినిధుల సన్మానం, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. త్వరలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ. 3 వేల కోట్ల నిధులను మంజూరు చేయబోతున్నట్లు, ఆ నిధులను గ్రామాల అభివృద్ధికి వినియోగిస్తారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి ఐక్యతతోనే సాధ్యమని, వివాదాలకు తావులేకుండా సంఘ పెద్దలు చొరవ చూపాలని అన్నారు. కురుమ జాతి నుంచి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు ఎన్నిక కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మల్కాజిగిరి లోక్‌సభ సభ్యుడు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, కురుమ జాతి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి గౌరవ అధ్యక్షుడు గొరికే నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగంటి వెంకటేష్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ జడ్పీ చైర్మన్లు తుల ఉమా, సరిత, రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, ప్రసన్నకుమార్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.